రెండు రాష్ట్రాలలో రాజ్యాధికారం దక్కించుకోవాలి: కాపు నేతలు

విశాలాంధ్ర - వెంకటగిరి: శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా వెంకటగిరి టౌన్ ఈరోజు రెండురాష్ట్రాల్లో ఉండే తెలంగాణ ఆంధ్రాలో ఉండే కాపు సంఘం లో ఉన్న ముఖ్య నాయకులు జిల్లా ప్రెసిడెంట్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంపీలు మాజీ ఎమ్మె ల్యేలు మరియు దాసరి రాము కొండ దేవయ్య పటేల్ ఈసమావేశమునకు హాజరైనారు. హైదరాబాదు నందు బిహెచ్ఎల్ హెూటల్ సుప్రభాత్ లో) 11 గంటలకు జరిగినది ఈ సమావేశము నందు ఉమ్మడి రాష్ట్రాలలో తెలంగాణలో బండి.సంజయ్ ఆంధ్రలో పవన్ కళ్యాణ్ మద్దతు తెలపాలని ఏకగ్రీవంగా రాజ్యాధికారం దిశగా కాపులు ముందుకెళ్లాలని రెండు రాష్ట్రాలలో ముఖ్యమంత్రులుగాచూడాలని ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందని శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు తోట కృష్ణయ్య వెంకటగిరిలోని మిగతా కమిటీ సభ్యులు హాజరై నట్లు తెలిపారు.

ఇందిరమ్మ హౌసింగ్ కాలనీలో అంబలి పంపిణీ

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుచానూరు గ్రామపంచాయతీ పరిధిలో గల దామినేడు ఇందిరమ్మ హౌసింగ్ కాలనీలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గల ఆటో స్టాండ్ వద్ద తిరుపతి గంగ జాతర సందర్భంగా కాలనీ ప్రజలకు అంబలి పంపిణీ కార్యక్రమాన్ని తిరుచానూరు గ్రామపంచాయతీ సర్పంచ్ రామచంద్ర రెడ్డి ఏఐటియుసి చంద్రగిరి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి బ్రాహ్మణపట్టు ఎంపీటీసీ సభ్యులు యోగానంద రెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఆటో స్టాండ్ లో ఉన్న కార్మికులందరికీ బట్టల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుచానూరు పంచాయతీలు సుమారు 500 మందికి పైగా ఆటో కార్మికులు జీవనం కొనసాగిస్తున్నారని వారికి ఎలాంటి కష్టం కలిగిన వారికి అండగా పంచాయతీ అలాగే ఏఐటియుసి యూనియన్ సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని అన్నారు.అలాగే ఆటో కార్మికులు కూడా ఆటో తోలే సందర్భంలో అనేక జాగ్రత్తలు పాటించాలని ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తాగి ఆటోను నడప రాదని క్రమశిక్షణతో మెలగాలని ప్రయాణికుల పట్ల స్థానికుల పట్ల గౌరవ మర్యాదలు చూపాలని అలాంటివారికి అన్ని రకాల సహకారాలు అందిస్తామని అండగా ఉంటామని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులందరూ నాయకులకు శాలువలతో సత్కరించడం జరిగింది.ఇంకా ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు వెంకటేష్ రెడ్డి, దయానంద్, సుబ్రహ్మణ్యం పిల్లే. వాసు, వెంకీ దాము సురేష్ శ్రీనివాసులు లక్ష్మీ మరియు ఆటో కార్మికులు ఇందిరమ్మ హౌసింగ్ కాలనీ ప్రజలు స్థానికులు పాల్గొన్నారు.

హనుమజ్జయంతి నాడు ఆకట్టుకున్న భక్తి సంగీత కార్యక్రమాలు

విశాలాంధ్ర - తిరుమల: హనుమజ్జయంతిని పురస్కరించుకుని ఆదివారం తిరుమలలోని ఆకాశగంగ, జపాలి తీర్థంలో నిర్వహించిన భక్తి సంగీత కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆకాశగంగలోని శ్రీ బాలాంజ నేయస్వామివారి ఆలయం వద్ద ఆదివారం ఉదయం 9 నుండి 10 గంటల వరకు హిందూ ధర్మ ప్రచార పరిషత్ కళాకారులు శ్రీరామ నామ సంకీర్తనలు ఆలపించారు. అనంతరం చిన్నారులు హనుమాన్ చాలీసా జపించారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు దాససాహిత్య వాగ్గేయకారులు హనుమత్ సంకీర్తనలు గానం చేశారు. మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 4 గంటల వరకు హిందూ ధర్మ ప్రచార పరిషత్ కళాకారులు ఆంజనేయస్వామివారి ఆవిర్భావంపై హరికథ పారాయణం చేశారు.జాపాలి క్షేత్రంలో టిటిడి దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి శ్రీ పి.ఆర్.ఆనంద తీర్థాచార్యులు ఆధ్వర్యంలో కళాకారులు ఉదయం 8.30 నుంచి 10.30 గంటల వరకు హనుమాన్ చాలీసా పఠించారు. ఉదయం 10.30 నుండి 11.30 ఎస్వీ సంగీత, నృత్య కళాశాల అధ్యాపకురాలు డా.వందన ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు " శ్రీ హనుమాన్ జయ హనుమాన్, శ్రీ ఆంజనేయ జగదేకవీర, బంటు రీతి కొలువు.... తదితర కీర్తనలను సుమధురంగా ఆలపించారు. ఉదయం 11.45 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు చిన్నారులు " బాల ఆంజనేయ విజయం" నృత్య రూపకం ప్రదర్శించారు.అనంతరం మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 4 గంటల వరకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు పలు భక్తి సంకీర్తనలు ఆలపించారు.

ఘనంగా దళితవాడలోని అంబేద్కర్ విగ్రహాలు ఆవిష్కరణ

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ పుత్తూరు నారాయణ వనం మండల కేంద్రంలోని ఇప్పతంగల్ గ్రామంలోని ఆదివారం ఉదయం దళిత హక్కుల పోరాట సమితి ఇప్పతంగల్ గ్రామ కమిటీ దళితుల హక్కులపోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు డి మహేష్ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేశారు ఈ కార్యక్రమానికి డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు ఎక్స్ ఎంఈఓ జై రావు, సిసి నాగేంద్ర కుప్పయ్య ,గ్యాస్ రవి, అపరంజి విగ్రహ ఆవిష్కరణ చేశారు అనంతరం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావిని భారతదేశానికి భారత రాజ్యాంగాన్ని అందించారని అందరికీ సమానంగా హక్కులు కల్పించాలని స్త్రీలకు రిజర్వేషన్ కల్పించాలని తన పదవి సైతం త్యాగం చేశారని ఓటు హక్కును కల్పించాలని రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులపాటు రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు తిరిగి అందరికి సమానంగా రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు ఇంకా కూడా దళిత గ్రామాల పైన పెత్తందారులు చలాయిస్తున్నారని రాజకీయంగా ఎదగడంలో పనిచేస్తున్నారని రిజర్వేషన్లను పొందిన అధికారం మాత్రం వాళ్లే నడిపిస్తున్నారని తెలిపారు చాలా గ్రామాల్లో అగ్రవర్ణాలు దళితులను గుడ్లకి కూడా రప్పించడం లేదని ఆవేదన చెందారు అందరూ అంబేద్కర్ చెప్పినట్లుగా బాగా చదివి ఉన్నత స్థాయికి అధికారాన్ని చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మంగయ్య ధనపాల్ చిన్నం కాలయ్యలక్ష్మణ్ మూర్తి వెంకటేష్ ధనుంజయులు ఆర్మూర్ సాయి రమేష్ భాస్కర్ వెంకటేష్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

హాకథాన్ తో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర - గూడూరు : హాకథాన్ 24గంటలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలల డైరెక్టర్ డాక్టర్ మోహన్ అన్నారు. ఆదివారం ఉదయం ఆదిశంకర కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యజీవితంలో టెక్నాలజీని అనుసంధానం చేసేందుకు, విద్యార్థులు నేర్చుకున్న టెక్నాలజీని భావితరాలకు అందజేసే విధంగా వారి లోని నైపుణ్యాలను ప్రదర్శించేందుకు కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో24 గంటల హాకథాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 300 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. కళాశాలలో వినూత్నంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు 2500 మంది విద్యార్థులు ఆసక్తి చూపారన్నారు. వారిలో 300 మందిని ఎంపిక చేసి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమై సోమవారం ఉదయం 9 గంటల వరకు ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. ఈ తరహా కార్యక్రమాల వలన విద్యార్థుల్లోని నైపుణ్యాలను ప్రదర్శించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏఓ రామయ్య, హెచ్ఓడిలు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ క్రీడా సంరంభం.. అట్టహాసంగా ఆరంభం

-ఒకే వేదికపై 1000 జట్లు.. 15000 మంది క్రీడాకారులు -దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే చోట 16 గ్రౌండ్లు ఏర్పాటు
-చెవిరెడ్డి కుటుంబం వెంటే చంద్రగిరి యువత : వైవీ సుబ్బారెడ్డి -చంద్రగిరి ఐపీఎల్ టోర్నీకి యువత నుంచి విశేష స్పందన

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :"క్రికెట్.. అత్యధిక శాతం మంది యువత కోరుకునే ఆట.. సరదాగా.. ఉత్కంఠగా.. మ్యాచ్ లను ఆస్వాదించే అభిమానుల సంఖ్య పెద్దగానే ఉంటుంది. అటువంటి ఆటను గ్రామీణ యువతకు పరిచయం చేయడమే కాకుండా వారిలోని క్రీడా నైపుణ్యతను వెలికి తీయడానికి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రతి ఏటా టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. కరోనా కారణంగా గత రెండేళ్లుగా నిలిచిన క్రికెట్ టోర్నమెంట్ ను చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పునఃప్రారంభం చేశారు. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి క్రికెట్ పై పట్టున్న క్రీడాకారులను వెలికితీయడానికి శ్రీకారం చుట్టారు. తుమ్మలగుంట వేదికగా ఒకే చోట 16 గ్రౌండ్లను ఏర్పుటు చేసి ఒక్కో గ్రౌండ్ నుంచి నాలుగు మ్యాచ్ లు ఆడుకునేలా ఏర్పాట్లు చేశారు. ఆరు మండలాల్లో 108 గ్రామ సచివాలయాలు ఉండగా అందులో నుంచి వెయ్యి జట్లు క్రికెట్ పోటీల్లో పాల్గొనేందుకు దరఖాస్తులు చేయడంతో అందుకు తగ్గ రీతిలో సమయం కేటాయించారు. ఒక వేదికపై నుంచి 15000 మంది క్రికెట్ క్రీడాకారులు పోటీలో తలబడనుండగా ఆటను తిలకించడానికి వేలాది మంది క్రికెట్ అభిమానులు తరలి వస్తున్నారు. "తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట వేదికగా వైఎస్ఆర్ గ్రామీణ క్రికెట్ టోర్నమెంట్ (చంద్రగిరి ఐపీఎల్)ను టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి చేతులు మీదుగా ప్రారంభం చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే టోర్నమెంట్ విజయవంతం కావాలని అతిథులు అందరూ అభిప్రాయపడ్డారు. ముందుగా క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలకు బహూకరించనున్న ట్రోఫీలు, మెడల్స్ గ్యాలరీని ప్రారంభించారు. అనంతరం క్రీడా మైదానంలోకి చేరుకుని క్రీడాకారులను పరిచయం చేసుకున్న తర్వాత కొంత సమయం జిల్లా కలెక్టర్, టీటీడీ ఛైర్మన్ లు మ్యాచ్ ను ఆడుతూ ఆటలను ఆరంభించారు. యువత అంతా.. చెవిరెడ్డి కుటుంబం వెంటే..చంద్రగిరి యువత మొత్తం చెవిరెడ్డి కుటుంబం వెంటే నడుస్తోందని చెప్పడానికి వెయ్యి జట్లు,15000మంది క్రీడా కారులతో జరుగుతున్న టోర్నమెంట్ నిదర్శనమని టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన చంద్రగిరి నియోజక వర్గ ప్రజలను తన కుటుంబ సభ్యులుగా భావించే చెవిరెడ్డి కుటుంబం పట్ల ప్రజలు విధేయతను చూపుతున్నారన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిలుపునిచ్చిన పది రోజుల్లో వెయ్యి జట్లు పోటీకి సిద్ధం కావడం చూస్తుంటే ప్రజల్లో ఆ కుటుంబానికి ఉన్న ఆదరణ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చన్నారు. అసాధ్యాలను సుసాధ్యం చేయగల సత్తా ఒక్క చెవిరెడ్డికి మాత్రమే ఉందని, అందుకే ఆయన ఎంత పెద్ద కార్యక్రమాన్ని అయినా అలవోకగా విజయవంతం చేయగలరన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ పండుగలు, పర్వదినాలు, కష్టాలు, విపత్తులు ఇలా సందర్భం ఏదైనా సరే నేనున్నాను అన్న భరోసా కల్పించే చెవిరెడ్డి వంటి నాయకుడు ఎమ్మెల్యేగా దొరకడం అదృష్టంగా భావించాలన్నారు. కరోనా సమయంలో తన ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్న విషయాన్ని గుర్తు చేశారు. అలాగే క్రీడాకారులకు భాసటగా నిలిచేందుకు క్రికెట్ టోర్నమెంట్ లను నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ బాలాజీ, తుడా వీసీ హరిక్రిష్ణ, కార్యదర్శి లక్ష్మీలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

దేశానికి ఆలయాలు కాదు.. క్రీడామైదానాలు కావాలి..భారత దేశానికి కావలసింది క్రీడామైదానాలు కానీ.. ఆలయాలు కాదు అన్న స్వామి వివేకానంద మాటలను స్ఫూర్తిగా తీసుకుని గ్రామీణ ప్రాంత యువతను క్రీడల్లోకి తీసుకు రావడానికి తనవంతు ప్రయత్నం చేస్తున్నానని చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెల్లడించారు. నలభై ఏళ్ల వయస్సు వచ్చిన తర్వాత ఆసుపత్రికి వెళ్లకూడదు అనుకుంటే 20 ఏళ్ల నుంచే గ్రౌండ్ కు వెళ్లడం అలవరచుకోవాలన్నారు. వైఎస్ఆర్ గ్రామీణ క్రికెట్ టోర్నమెంట్ ద్వారా యువకుల మధ్యన స్నేహం, గ్రామాల మధ్య సత్సంబంధాలను పెరుగుతాయన్నారు. టోర్నమెంట్ లో గెలుపు, ఓటమిలను క్రీడా స్ఫూర్తితో తీసుకుని స్నేహపూర్వక వాతావరణంలో మ్యాచ్ లను ఆడాలని క్రీడాకారులకు ఆయన సూచించారు. ప్రజలకు అండగా నిలవడమే బలహీనత కష్టాలు వచ్చినా.. సంతోషం వచ్చినా.. అపద వచ్చినా.. ఆర్థిక సమస్యలు వచ్చినా.. కులం చూడం.. మతం చూడం.. పార్టీలు చూడం.. అందరికీ అండగా నిలవడమే నాకున్న బలహీనత.. నా కుటుంబంతో సమానంగా ప్రజలను చూసుకోవడం మొదటి నుంచి నాకున్న అలవాటు.. అంటూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్పష్టం చేశారు. క్రీడల్లో గ్రామీణ యువతను ప్రోత్సహిస్తూ క్రీడా నైపుణ్యత వెలికి తీయడానికి ప్రతి ఏటా వైఎస్ఆర్ గ్రామీణ క్రికెట్ టోర్నమెంట్ లను నిర్వహిస్తున్నామన్నారు. టోర్నమెంట్ లో పాల్గొనే ప్రతి జట్టుకు రూ.20వేలు విలువైన క్రికెట్ కిట్ ను ఇవ్వడంతో పాటు ప్రతి క్రీడాకారునికి బ్రాండెడ్ టీ షర్ట్, పార్టిసిపేట్ సర్టిఫికేట్, మెడల్స్ ఇస్తున్నట్టు తెలిపారు. జట్లు మధ్యన విభేదాలు రాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన ఎంతో నిష్ణాతులైన 80 మంది అంపైర్లను అందుబాటులోకి తెచ్చామన్నారు. టోర్నీలో విజేతగా నిలిచిన వారికి రూ.25లక్షల మేరకు నగదు బహుమతులు ఇస్తున్నామని చెప్పారు. క్రీడాకారులకు ఇబ్బంది తలెత్తకుండా ప్రతి రోజు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు నిరంతరం అల్పాహారం, భోజనం, తాగునీరు వంటి సదుపాయాలు కల్పిస్తున్నట్టు వివరించారు. చివరగా అతిథులచే క్రీడా జ్యోతిని వెలిగించి టోర్నమెంట్ ను లాంఛనంగా ప్రారంభించారు. తొలిరోజు పోటీల్లో తలపడిన నాలుగు జట్లు క్రికెట్ టోర్నమెంట్ తొలిరోజు పోటీల్లో నాలుగు జట్లు తలపడగా రెండు జట్లు విజేతగా నిలిచాయి. మొదటగా పాకాల మండలం దామలచెరువు, బందార్లపల్లి జట్లు పోటీలో నిలవగా దామలచెరువు జట్టు బ్యాటింగ్ ఎంచుకుని పది ఓవర్లలో 39 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్ తీసుకున్న బందార్లపల్లి జట్టు వికెట్ నష్టపోకుండా 40 పరుగులతో అజేయంగా నిలిచింది. అలాగే మంగళం జట్టు మరియు సప్తగిరికాలనీ జట్టు బరిలోకి దిగాయి. ఆ రెండు జట్లు మధ్య జరిగిన ఉత్కంఠ భరిత పోరులో సప్తగిరికాలనీ పంచాయతీ జట్టు ఒక వికెట్ కోల్పోయి 22 పరుగులుతో విజేతగా నిలిచింది.

ఎస్టియు నాయకుని కుమార్తెను
సన్మానించిన మస్తాన్ యాదవ్

విశాలాంధ్ర - వెంకటగిరి : ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 589/600 మార్కులతో వెంకటగిరి టౌన్ ఫస్ట్ సాధించిన కుమారి తాళ్లూరు ఖ్యాతి శ్రీధరి గారిని స్థానిక ఎన్జీవో కాలనీలోని వారి నివాసానికి చేరుకుని మన డాక్టర్ మస్తాన్ యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ మస్తాన్ యాదవ్ ఘనంగా సన్మానించి,కెరీర్ గైడెన్స్ ఇచ్చారు.అలాగే తన బాల్య స్నేహితుడు,ఖ్యాతి శ్రీధరి తండ్రి అయిన తాళ్లూరు శ్రీనివాసులు మరియు అన్నపూర్ణ దంపతులను కూడా ఘనంగా సత్కరించారు

ఆదిశేషు టాక్సీ ఓనర్స్ కం డ్రైవర్స్ అసోసియేషన్
నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరంలో ఆదిశేషు టాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఎ ఐ టి యు సి నగర కార్యదర్శి ఎన్ డి రవి తెలిపారు. ఆదివారం తిరుపతి బైరాగి పట్టెడ లోని సిపిఐ కార్యాలయంలో టాక్సీ డ్రైవర్ల ముఖ్యుల సమావేశం చంద్ర అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశం కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి మాట్లాడుతూ తిరుపతి నగరంలో టాక్సీ డ్రైవర్ల సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఈ సమస్యల పరిష్కారం కోసం నూతనంగా ఎన్నుకోబడుతున్న కమిటీ ఏఐటియుసి నాయకత్వంలో బాధ్యతాయుతంగా పనిచేయాలని వారికి సూచించారు. టాక్సీ డ్రైవర్ల పై పోలీసుల దాడులు మానుకోవాలని, అదేవిధంగా తిరుమలలో కూడా ట్యాక్సీ సౌకర్యం కోసం గ్రీన్ జోన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనేక సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో దశలవారీగా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆదిశేషు ట్యాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఏఐటియుసి అనుబంధంగా నూతన కమిటీని ప్రకటించారు.గౌరవ అధ్యక్షులుగా ఎన్ డి రవి, అధ్యక్షులుగా వై చంద్ర, వైస్ ప్రెసిడెంట్గా సి ప్రభాకర్ , కార్యదర్శిగా సిహెచ్ నాగరాజు, సహాయ కార్యదర్శిగా పి కిరణ్ , బి రామి రెడ్డి , డి రమేష్, కోశాధికారిగా కె తిరుమలరావు తోపాటు మరో ఏడు మంది కమిటీ సభ్యులును ఏకగ్రీవంగా సమావేశం ఎన్నుకున్నది .నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు వై చంద్ర, సిహెచ్ నాగరాజు మాట్లాడుతూ ఏఐటియుసి నాయకత్వం మాకు సంఘాన్ని ఏర్పాటు చేసి మాకు బాధ్యతలు అప్పగించినందుకు ఏఐటియుసి జిల్లా మరియు నగర నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని వారు తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - బంగారుపాళ్యం - మండల కేంద్రంలోని య న్ పీ. చెంగ్రాయ నాయుడు చిల్డ్రన్స్ పార్కు వద్ద ఆయన కుమారుడు చిత్తూరు మాజీ ఎమ్మెల్యే య న్ పీ. వెంకటేశ్వర చౌదరి సహకారముతో తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి వైద్య నిపుణులచే ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు .ఈ వైద్య శిబిరానికి మండలంలోని మారుమూల గ్రామాల ప్రజలు ఈ కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ శిబిరానికి సుమారు 120 మంది హాజరై చికిత్స చేయించుకోగా 20 మందికి కంటి ఆపరేషన్లకు తిరుపతికి తీసుకెళ్లి ఆపరేషన్లు చేయనున్నట్లు నిర్వాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర చౌదరి, మాజీ ఏఎంసీ చైర్మన్ జయచంద్ర నాయుడు, జంబు వారి పల్లి మాజీ సర్పంచ్ కమల్ నాద రెడ్డి, భాను ప్రకాష్, అభి., తిరుపతి శ్రీ అరవింద కంటి వైద్య నిపుణులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన శ్రీ వజ్రాల సుంకలమ్మ తిరణాల

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక చెరుకట్ట వద్ద వెలిసిన శ్రీ వజ్రాల సుంకలమ్మ దేవత తిరణాల ఈనెల శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు సుంకులమ్మ తల్లి తిరుణాల ఘనంగా కొనసాగింది. ఆలయ నిర్వాహకులు వేద పండితులు తెల్లవారుజామున అమ్మవారిని ప్రత్యేక అలంకరణతో పూజ పునస్కారాలు ప్రారంభిస్తారన్నారు. తిరుణాల సందర్భంగా జూనియర్ కేటగిరి సంబంధిత ఎద్దులు బండలాగుడు పోటీలతో పాటు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు నగదు బహుమతులు ఆలయ నిర్వహకులు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అందజేశారు. తిరుణాల సందర్భంగా సీనియర్ కేటగిరి సంబంధిత ఎద్దు బండ్లలాగుడు పోటీలు సందర్శించేందుకు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, బద్వేల్, మైదుకూరు, కడప, ఆళ్లగడ్డ, కర్నూలు, అన్నమయ్య జిల్లా నగరంలోని పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కాయకర్పూరం సమర్పించారు. నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుణాల సందర్భంగా మొదటి బహుమతులు రూ.1.50.000 శక్తి గ్రూప్ పరిశ్రమ (కంపెనీ) అధినేత చప్పా రెడ్డి రామ సుబ్బారెడ్డి శక్తి ఇంజనీరింగ్ పరిశ్రమ భాగస్వామి యన్ రహమతుల్లా రెండో బహుమతి రూ 1.00.000 తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరం చెందిన కేపిఆర్ కన్‌స్ట్రక్షన్ కట్ట పున్నారావు మూడో బహుమతి రూ. 75000 హైదరాబాద్ నగరం రైల్వే గుత్తదారుడు వి సత్యనారాయణ నాలుగో బహుమతి రూ.50,000 కడప జిల్లా బద్వేల్ నగరం చెందిన మరం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంకట సుబ్బారెడ్డి ఎస్వి కన్‌స్ట్రన్ ఐదో బహుమతి రూ.25000 కమలాపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సి ఎస్ నారాయణ రెడ్డి ఆరో బహుమతి రూ 15000 కమలాపురం కే అప్పాయిపల్లె బోయిళ్ళ శివశంకర్ రెడ్డిలు నగదు బహుమతి నా ఎడ్ల యజమానులకు నగదుబహుమతి తోపాటు ఆలయ సంబంధిత జ్ఞాపిక బహుమతిని అందజేశారు. సాయంత్రం నగర పురవీధుల్లో సుంకలమ్మ తల్లి ఊరేగింపు కోలాటం నిర్వహించగా భక్తులను ఆకట్టుకుంది.

'అమ్మ'కు వందనం
మాతృమూర్తి రుణం ఎలా తీర్చగలం

విశాలాంధ్ర- యర్రగుంట్ల : సృష్టిలో ఎన్నో వింతలు, విశేషాలు, అద్భుతాలు. వాటన్నింటినీ మించిన అద్భుతమే అమ్మ. నిర్వచించడానికి పదాలు సరిపోని అపురూపం అమ్మ. తిథులు మారినా..యుగాలు గడిచినా తరిగిపోని కమ్మదనం అమ్మ. కాళ్లతో తన్నుతున్నా..నవమాసాలు మోసి కని పెంచే దైవం అమ్మ. బిడ్డలు తప్పు చేసినా కడుపులో దాచుకొనే మానవతారూపం. సృష్టి ఉన్నంత వరకు నిలిచి ఉండే అపురూప అద్భుతం అమ్మే. అంతర్జాతీయ మాతృమూర్తి దినోత్సవాన్ని పురస్కరించుకొని పారిశ్రామిక ప్రాంతమైన ఎర్రగుంట్లలో వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ నేపథ్యంలో స్థానిక పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తూ ప్రవృత్తిగా రచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తున్న జయంతి కలం నుండి జాలువారిన ఓ కవిత ఈ ప్రాంతవాసులను ఆకట్టుకుంది. జయంతి అక్షరమాలలో..అమ్మ రెండు అక్షరాల పదం ఆ పిలుపులో ఎంతో తీయదనం ఉంది. ఆ అంటే అనురాగం ! మ అంటే మమకారం ! ఈ రెండూ కలబోసిన అమ్మను..తన ప్రతిరూపంగా మనకు ఇచ్చాడు ఆ పరమాత్ముడు..సృష్టికి మూలం అమ్మ, పునర్జన్మలాంటి పురిటి నొప్పులను తన పంటి బిగువున భరిస్తూ..తన బిడ్డకు జన్మనిస్తుంది. పుట్టిన తన బిడ్డను చూసుకొని తను పడిన బాధనంతా మరిచి ఆనంద భాష్పాలతో ప్రేమగా తన గుండెకు హత్తుకుంటుంది. తన బిడ్డ ఆకలితో ఏడ్చినా నిద్రలో ఉలిక్కిపడినా తను తల్లడిల్లుతుంది.. తనబిడ్డకు చందమామను చూపిస్తూ ప్రేమగా గోరుముద్దలు తినిపిస్తుంది..తనబిడ్డను లాలించి పాలించి ప్రేమగా జోకొడుతూ నిద్రపుచ్చుతుంది..తన ఒడిలో కూర్చోబెట్టుకొని మంచి చెడులను వివరిస్తుంది. తన బిడ్డకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ తనను పెంచి పెద్దచేసి తీర్చిదిద్దుతుంది..ఇంత చేస్తున్న అమ్మకు ఏమిచ్చి తన రుణం తీర్చుకోగలం..అంటూ జయంతి వ్రాసిన కవిత ఎంతో ఆలోచింప చేస్తోంది. ప్రస్తుత సమాజంలో మాతృమూర్తులను సైతం అనాథాశ్రమాలకు అంకితం చేస్తున్న కలికాలంలో ఇలాంటి కవితలు సమాజానికి ఉపయుక్తంగా దోహదపడతాయని చెప్పడంలోఎలాంటి అతిశయోక్తి లేదు.

ఆగమోక్తంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ మహాసంప్రోక్షణ
- భక్తులకు దర్శనం ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి కపిలతీర్థంలో గల పురాతన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ మహాసంప్రోక్షణ ఆదివారం ఆగమోక్తంగా జరిగింది.ఇందులో భాగంగా ఉదయం యాగశాల వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, కుంభప్రదక్షిణ చేపట్టారు. ఉదయం 9 నుంచి 10 గంటల మధ్య మిథున లగ్నంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి కళావాహన, మహాసంప్రోక్షణ నిర్వహించారు. ఆ తర్వాత భక్తులకు దర్శనం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్ దంపతులు,తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు, కంకణభట్టార్ శ్రీ సూర్యకుమార్ ఆచార్యులు, డెప్యూటీ ఈవో శ్రీ దేవేంద్ర బాబు, ఏఈఓ పార్థసారథి, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

జూనియర్ ఎన్టీఆర్ అభిమానులచే రక్తదానం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: సూళ్లూరుపేట లో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు, ఆదివారం స్థానిక సత్య సాయి కళ్యాణ మండపం లో మెగా రక్తదాన శిబిరం జరిగింది 350 మంది ఈ రక్తదాన శిబిరం లో పాల్గొని రక్తదానం చేశారు. రక్తదాతలందరికీ వెంకటేష్ యాదవ్(వెంకీ) కృతజ్ఞతలు తెలిపారు, స్టేట్ ఎన్టిఆర్ ఫ్యాన్స్ కన్వీనర్ కృష్ణ యాదవ్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ రక్తదాన శిబిరం లో టిడిపి నియోజకవర్గం ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం, పార్లమెంట్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి ,అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి పాల్గొని రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు,అనంతరం జరిగిన సమావేశం లో నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలు వేసి నివాళి సమర్పించారు, ఎన్టీఆర్ శతజయంతి క్యాలెండర్ ను విడుదల చేశారు, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులను ,రక్తదానం చేసిన యువకులను అభినందించారు,ఈ కార్యక్రమం లో టిడిపి నేతలు కొక్కు శంకరయ్య, కిశోరె ,మేడా సాయి,పెంచలయ్య, చిట్టేటి పెరుమాలు ,తదితరులు పాల్గొన్నారు. రక్తదాన శిబిరం నిర్వహణకు నెల్లూరు రెడ్ క్రాస్ వారు సహకారాన్ని అందజేశారు.

బాధిత ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-వెంకటగిరి: డక్కిలి మండలం,మోపూరు పంచాయతీ మోపూరు రోడ్ ఎస్సీ కాలనీకి చెందిన మద్దూరి నగేష్ అలియాస్ మహేష్ ఇటీవల ప్రమాదవ శాత్తు విద్యుత్ ఘాతానికి గురై మరణించారు. ఆ విషయం తెలుసుకున్న వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ మోపూరు లో వారి స్వగృహానికి వెళ్లి మహేష్ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు..మహేష్ గారికి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.. వారితోపాటు వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు, స్నేహితులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు మండల పరిధిలోని రాచపాళెం వారు ఇంద్రియాల లో అతి ముఖ్యమైనటువంటి కంటికి పరీక్షలు చేసి రోగులకు ఉచిత చికిత్స అందించడం, ఆపరేషన్లు చేయించడం అభినందనీ యమని, విశ్రాంత వైద్యులు డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి అన్నారు. పుత్తూరు మెయిన్ స్కూలు నందు స్వయంకృషి జనహిత స్వచ్ఛంద సేవా సంస్థ రాచపాళెం, శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి తిరుపతి వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంకృషి జనహిత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి బి. చెంగ్రాజు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా గత రెండు సంవత్సరాలుగా పుత్తూరు పట్టణము మరియు పరిసర ప్రాంత గ్రామాలలో నిత్యాన్నదానం, విద్య వైద్య కార్యక్రమాలు, విశ్రాంత ఉద్యోగుల కోసం పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, సంస్థ ద్వారా నిర్వహిస్తున్న ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ జిల్లా సహాధ్యక్షులు యుగంధర్ రాజు మాట్లాడుతూ స్వయంకృషి సంస్థ చేస్తున్న పలు కార్యక్రమాలను అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు అయిన శ్రీనివాసులు రెడ్డి యుగంధర్ రాజు ద్వారా అరవింద్ కంటి ఆసుపత్రి వైద్యులను ఘనంగా సత్కరించారు. పుత్తూరు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు భాస్కర్ రాజు మాట్లాడుతూ స్వయంకృషి సంస్థ చేస్తున్న ఈ సేవ కార్యక్రమానికి పుత్తూరు విశ్రాంత ఉద్యోగుల సంఘం తరఫున స్వచ్ఛందంగా సేవలందిస్తున్నామని భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పుత్తూరు పట్టణం మరియు పరిసర ప్రాంత గ్రామాల నుంచి దాదాపు 200 మంది ఉచిత కంటి వైద్య శిబిరానికి హాజరై, పరీక్షలు చేయించుకున్నారు. వీరికి డాక్టర్లు పరీక్ష చేసి శస్త్ర చికిత్స అవసరమైన 35 మందిని గుర్తించి వారికి ఉచిత రవాణా సౌకర్యం కల్పించి తిరుపతి శ్రీ అరవింద్ కంటి ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు. వీరికి ఉచిత శాస్త్ర చికిత్స నిర్వహణ తర్వాత తిరిగి పుత్తూరుకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించి పంపిస్తామని తెలియజేశారు. దృష్టి దోషమున్న వారికి పరీక్షలు చేసి కంటి అద్దములను తక్కువ ధరకే అందించారు. కొంతమందికి మదనపు వైద్య సహాయం కోసం శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వయంకృషి జనహిత స్వచ్ఛంద సేవా సంస్థ కోశాధికారి విజయకుమార్, విశ్రాంత ఉద్యోగుల సంఘం నుంచి అరుణాచలం రెడ్డి, గుణశేఖర వర్మ, ముని కృష్ణయ్య, వెంకటకృష్ణ, మునిరత్నం ఆచారి, మెయిన్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం ఆచారి తదితరులు పాల్గొని స్వచ్ఛంద సేవను అందించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు కు చెందిన స్కౌట్ మాస్టర్ ఏ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్కౌట్ విద్యార్థులు సేవలు అందించారు పాల్గొన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

తోతాపురికి కిలో కనీసం ధర రూ.35 ప్రకటించాలి

ఎపి రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర - పుంగనూరు : రాష్ట్ర ప్రభుత్వం చిత్తూరు జిల్లా మామిడి రైతులను ఆదుకునేందుకు తోతాపూరి కి కనీస మద్దతు ధర కిలోకి ?35 చొప్పున చెల్లించాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు, మామిడి ఉత్పత్తిదారులసంఘం గౌరవ అధ్యక్షులు టీ. జనార్ధన్ డిమాండ్ చేశారు. ఆదివారం పుంగనూరు పట్టణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గత సంవత్సరం పల్ప్ ఫ్యాక్టరీ యజమానులు తోతాపురి మామిడికి కిలోకు ?67 కు రైతుల నుండి కొనుగోలు చేసిన విషయం గుర్తుంచుకోవాలన్నారు. మామిడి సాగుకు, మందులు కొట్టడానికి ఎకరాకు లక్ష పైగా ఖర్చు అవుతుందని, అలాగే ఈ దఫా 50 శాతం లోగానే పంట చేతికి వచ్చేటువంటి పరిస్థితి ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో మామిడి రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు గుజ్జు యజమానులతో మరోసారి సంప్రదించి గిట్టుబాటు ధర కనీసం 35 రూ చెల్లించేలా చూడాలని పేర్కొన్నారు. లేనిచో రైతాంగం తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని అన్నారు. ఇప్పటికే మామిడికి గిట్టుబాటు లేక రైతులు మామిడి పంట పట్ల విరక్తి చూపుతూ ఇతర పంటలవైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. మామిడి రైతుల్ని ఆదుకోకపోతే భవిష్యత్తులో పంట విస్తీర్ణం తగ్గి దేశానికి సైతం విదేశీ మారక ద్రవ్యం తగ్గిపోవడం జరుగుతుందని పేర్కొన్నారు. మామిడిని వాణిజ్య పంటగా పేర్కొని ధరలు నిలకడగా ఉండేట్టుగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లాకు మామిడి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు .లేనిచో భవిష్యత్తులో రైతాంగ ఉద్యమాల్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.

చిత్తూరు గంగమ్మ జాతరకు భారీ బందోబస్తు:30 వ యాక్ట్ అమలు

విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరు గంగమ్మ జాతర వేడుకలు పురస్కరించుకొని 600 మంది సిబ్బందితో బారి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చిత్తూర్ డిఎస్పి శ్రీనివాస్ మూర్తి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రత్యేకమైన తనిఖీలు 05 చెక్ పోస్టులు, 14 పికట్లు, 04 రక్షక్ మొబైల్స్, 08 బ్లూ కోట్ మొబైల్స్ 24 గంటలు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, కావున ప్రజలు పోలీసు వారికి సహకరించాలన్నారు. బజారు వీధిలో జరుపు నడి వీధి గంగమ్మతో పాటుగా పట్టణ పరిసర ప్రాంతంలో మరో పది ప్రాంతాలైన గిరింపేట, కొంగారెడ్డిపల్లి, కట్టమంచి, సంతపేట, ఓబనపల్లి, ఓబనపల్లి కాలని, మంగసముద్రం మొదలగు ప్రాంతాలలో మండపాలు ఏర్పాటు చేస్తున్న క్రమంలో పోలీసు శాఖ అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మండపాల ప్రాంగణాలలో జరుగు అన్ని విషయములు ఒక ఎస్సై స్థాయి అధికారి మరియు సిబ్బంది తో పర్యవేక్షిస్తున్నట్టు చెప్పారు దొంగతనాలు అరికట్టుట కోసం ప్రత్యేకమైన టీం లు ఏర్పాటు చేసామన్నారు గుడి ప్రాంగణం, చుట్టుప్రక్కల పరిసర ప్రాంతాలు కవర్ అయ్యే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమైనదని, పోలీసు వారి ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు, ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.ఇందుకు గాను మొట్టమొదటి సారిగా అన్ని డిపార్ట్మెంట్ల కలయికతో " కెసిఆర్ జంక్షన్ వద్ద ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనది. దీని ద్వారా భక్తులకు సూచనలు, సలహాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు అన్నియు బజారు వీధి, చర్చి వీధి, పోన్నియమ్మన్ కోయిల్ వీధి, హై రోడ్డు అనగా బజారు వీధి గంగమ్మ నాలుగు మాడ వీధులలో ఒకే అనౌన్స్మెంట్ ద్వారా తెలిచేయుటగాను ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసేమన్నారు. చిన్నపిల్లలను మహిళా పోలీసు వారి సహాయంతో గుర్తించి వారి తల్లిదండ్రుల యొక్క సెల్ ఫోను నెంబరును ఒక ట్యాగ్ పై వ్రాసి దాని పిల్లల చేతికి కట్టడం జరుగుతుంది లేదా సదరు సెల్ ఫోను నెంబర్లను పిల్లల ఎడమ చేతి పై వ్రాయబడుతుంది. పిల్లలు తప్పిపోయినప్పుడు సదరు ట్యాగ్ ద్వారా తల్లిదండ్రులను గుర్తించి పిల్లలను వారికి అప్పగించడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులకు, పిల్లలకు, ఆడవారికి పోలీసు శాఖ యొక్క మహిళా పోలీసు వారి సహకారంతో వారికి చేదోడువాదోడుగా ఉండడం జరుగుతుందన్నారు.రెండు రోజులు పండుగ వాతవరణం, రద్దీ ఉండడం వల్లన పెద్ద పెద్ద వాహనాలు చిత్తూరు పట్టణం లోపలకి రాకుండా నిలిపివేయబడును, కావున వ్యాపారస్తులు తగిన ఏర్పాట్లు చేసుకోగలరని సూచించారు. 17. వ తేది ఎంసెట్ పరిక్షలు ఉన్న విద్యార్థులు, వారి ప్రయాణాలకు సంబందపడి సొంత ఏర్పాట్లు చేసుకోగలరు, ఎవరికైన ఏదైన అసౌకర్యం కలిగిన పిసిఆర్ జంక్షన్ వద్ద ఉన్న కంట్రోల్ రూమ్ వచ్చి పోలీసు వారి సహాయం ఉండవచ్చు అని చెప్పారు. ఎమ్మెస్సార్ పిసిఆర్ ఉడిపి సర్కిల్, కట్టమంచి రైల్వే అండర్ బ్రిడ్జి చుట్టుపక్కల అనుమతించబడువు, కావున ప్రజలు సహకరించాలన్నారు.గంగమ్మ మండపాలకు వెళ్ళు భక్తులు ఎక్కడ పడితే అక్కడ వారి వాహనాలు పార్క్ చేయరాదు, పోలీసు వారు నిర్దేసించిన పార్కింగ్ స్థలములో వాహనాలను పార్క్ చేసుకోగలరు.ఎవరైన కొత్త వ్యక్తులు మీ యొక్క కాలనీలలో, వీధులలో అనుమానంగా తిరుగుతుంటే 100 ద్వారా తెలుపుగలరు. 17వ తేదిన గంగమ్మ నిమజ్జణం జరుగు సమయంలో ప్రజలు భారి సంఖ్యలో వేడుకలలో పాల్గొనడం జరుగుతుంది. కావున దొంగతనాలు జరుగు అవకాసం ఉన్నందున ఆడవారు బంగారు నగలు ధరించి వేడుకులకు రావద్దని వారి విలువైన వస్తువులు, సెల్ ఫోనులు, పిల్లలను జాగ్రత్తగా ఉంచుకోవాలని పోలీస్ వారు కోరడమైనది. మద్యం సేవించి పబ్లిక్ న్యూసెన్స్ చేయవారు, అల్లరి మూకలు, గొడవలు చేయువారిపై కఠినమైన చర్యలు తీసుకోబడును.30 యాక్ట్ అమలులో ఉన్నందున ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు వంటివి నిషేధించడమైనది, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అక్రమ ప్రాజెక్టులు సందర్శిస్తే ఉలుకపాటు ఎందుకు

రాష్ట్ర యువ నాయకులు బి.రామచంద్ర యాదవ్

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్ర యువ నాయకులు వ్యాపారవేత్త బడుగు బలహీన వర్గాల నేత బి రామచంద్ర యాదవ్ ఆదివారం రోజున తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు చిత్తూరు జిల్లాలో నిర్మాణం చేపడుతున్న రిజర్వాయర్లు అక్రమంగా పి ఎల్ ఆర్ సంస్థ చేపడుతున్నదని ప్రాజెక్ట్ నిర్మాణానికి ఎటువంటి అనుమతులు లేవని గ్రీన్ నేషనల్ ట్రిబ్యునల్ కోర్టు తీర్పు వెల్లడించడం రాష్ట్ర ప్రభుత్వానికి 100 కోట్ల రూపాయలు జరిమానా విధించడంతో మండలంలోని నేతి గుంట పల్లె గ్రామ సమీపాన నిర్మిస్తున్న రిజర్వాయర్ ను శనివారం రోజున నేను నా అనుచరులు రైతులు మీడియా సమక్షంలో సందర్శించడం జరిగిందన్నారు రైతులకు ఎటువంటి పరిహారం ఇవ్వకుండా ప్రాజెక్టులు నిర్మించడం ఏమిటని అక్కడ ప్రశ్నించడం జరిగిందన్నారు అంతేగాక కోర్టు ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని తెలియజేసినప్పటికీ పిఎల్ఆర్ సమస్త నిర్మాణం చేస్తుండడంతో అధికారాన్ని దిక్కరించడం ఎలా అంటూ ప్రశ్నించడం జరిగిందన్నారు. రైతుల తరఫున ప్రశ్నించడం నేరంగా భావించిన రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన పిఎల్ఆర్ సంస్థ పైన ఆరోపణలు చేస్తావా అంటూ మేము ఏదో వారి ఫర్నిచర్సును దోషం చేసినట్లు ఎస్సీ ఎస్టీ సభ్యులపై దాడులు చేసినట్లు తనపై తన అనుచరులపై ముఖ్యంగా దళితులపై అట్రాసిటీ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. దళితులపైన అట్రాసిటీ కేసులు నమోదు చేయడం పిరికి మాలిన చర్యగా భావించాలని పేర్కొనడం జరిగింది. మేము ప్రాజెక్టు సందర్శిస్తే మంత్రి పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డికి ఉలిక్కిపాటు ఎందుకని ప్రశ్నించడం జరిగింది. ప్రశ్నించే వారిపైన అక్రమ కేసులు పెట్టడం పరిహారం అడిగిన రైతులు పైన దౌర్జన్యం చేయడం తప్ప ఎటువంటి అభివృద్ధి చేసే సత్తా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డికి లేకపోవడం ప్రజలను వంచన చేయడమే అన్నారు. ఇలాంటి అట్రాసిటీ కేసులకు భయపడేది లేదని ఎన్ని కేసులు పెట్టినప్పటికీ ప్రజల పక్షాన పోరాటం చేస్తూనే ఉంటామని తెలియజేశారు అంతేగాక గతంలో కూడా సంక్రాంతి కానుక మహిళలకు పసుపు కుంకుమ చీర ఇవ్వాలని ఏర్పాటు చేస్తే మేమేదో మహిళలకు లిక్కర్ సప్లై చేసే విధంగా మాపై తప్పుడు కేసులు పెట్టడం జరిగిందన్నారు. అలాగే నియోజకవర్గ పరిధిలో ఉన్న యువతకు ఉద్యోగాలు కల్పించాలని జాబ్ మేళా నిర్వహిస్తే అప్పుడు కూడా మా పై తప్పుడు కేసులు పెట్టడం జరిగిందన్నారు . పెద్ద రెడ్డి చేసే అవినీతి అక్రమాలపై ప్రశ్నించడం వలన గతంలో ఆయన అభిమానులు ఆయన పార్టీ నాయకులు శ్రేణులు నాపై అత్యాయత్నం చేయడంలో భాగంగా మా ఇంటి పై దాడి చేయడం జరిగిందన్నారు. ఇలా దౌర్జన్యం దుర్మార్గాలు చేస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఓడించాలని కోరారు. మరి ముఖ్యంగా గ్రామ గ్రామాన వైయస్సార్ పార్టీ చేస్తున్న అక్రమాలను ప్రజలు గుర్తించి ఇప్పుడే కైనా పోరాటం చేసి అక్రమాలను నిలదీయాలని కోరారు. మాతృ దినోత్సవం సందర్భంగా మాతృమూర్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే హనుమాన్ జయంతి సందర్భంగా నియోజవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరికి అష్ట ఐశ్వర్యాలు కలగాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్సివైటీంసభ్యులు సాంబమూర్తి ఆనంద వెంకటేష్ అనిల్కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

హంస వాహనంపై వీణాపాణి

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరంలో వెలసి ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి హంసవాహనంపై సరస్వతీదేవిగా, ఉదయం చిన్నశేషవాసంపై వేణుగోపాలుడు భక్తులను అనుగ్రహించారు. బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజు 7.30 ఉదయం 9.30 గంటలకు ఐదు పడగల చిన శేష వాహనంపై శ్రీవేణుగానలోలుడు పురవిధుల్లో విహరించారు. స్వామి వారి వాహనం ముందు. చెక్క భజనలు, కోలాటాలు, మేళ తాళాల నడుమ వాహనసేవ వైభవంగా జరిగింది. ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలు అభిషేకం, శుద్ధి, తోమాల, పంచాంగ శ్రవణం అర్చన జరిపి తొలిగంటలో నైవేద్యం సమర్పించారు.

ఘనంగా స్నపన తిరుమంజనం..

వేణుగోపాలస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామివారి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ పాలు, పెరుగు, తేనే, చందనం, నారికేళి జలంతో అభిషేకించారు. దవళ వస్త్రంతో స్వామివార్లను శుభ్రం చేసి పవిత్ర తులసి మాలతో స్వామివారికి ఆలంకరించారు. తదుపరి కర్పూర నీరాజనాలు సమర్పించారు. సాయంత్రం 5.30 గంటలకు స్వామివారికి ఊంజల్ సేవ వేద మంత్రాలతో నేత్రపర్వంగా జరిగింది. రాత్రి ఎడు నుంచి 9 గంటల వరకు స్వామి వారు వీణ ధరించి సరస్వతి రూపంలో హంస వాహనంపై ఆశీనులై పురవీధుల్లో విహరించారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులు నీటి మొక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవొ నగరత్న,ఏఈవొ మోహన్, సూపరింటిండెంట్ రమేష్ బాబు, ఆలయ అధికారి సురేష్ కుమార్, కంకణబట్టు గోపాలాచార్యులు, నారాయణ దాసరి, కిరణ్ భట్టాచార్యులు వరదాచార్యులు పర్యావేక్షకులు, అర్చకులు, టీటీడీ సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.-వాహనసేవలో నేడు కార్వేటినగరంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడుపై రోజు సోమవారం ఉదయం స్వామి వారు సింహ వాహనంపై విహరించనున్నారు. సాయంత్రం ముత్యపు పందిరిపై నగర వీధుల్లో ఊరేగ నున్నట్లు ఆలయ అధికారి సురేష్ కుమార్ పేర్కొన్నారు.

పాఠశాల విద్య తో పాటు విజ్ఞానం కూడా కావాలి

విశాలాంధ్ర - వి. కోట : విద్యార్థులు కేవలం పాఠశాల చదువులకే పరిమితం కాకుండా ఇతర అంశాలపై విజ్ఞానం పెంపొందించుకోవాలి. వి.కోట శాఖా గ్రంథాలయం లో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో పిల్లలకు వినోదం తో కూడిన విజ్ఞాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వేసవి సెలవుల్లో పిల్లలు సమయాన్ని సద్వినియోగం చేసుకునేందుకు గ్రంథాలయంలో గణితం, కథలు వినుట, కథలు చెప్పుట , పుస్తక పఠనము, చిత్రలేఖనము, సంగీతం, పేపర్ ఆర్ట్ వంటి సృజనాత్మక కార్యక్రమాలను ఉపాధ్యాయుల ద్వారా చేపడుతున్నారు. కార్యక్రమం లో విద్యార్థులు, ఉపాధ్యాయలు గ్రంథాలయ సిబ్బంది వహాబ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న డిఆర్ బకాయిలు చెల్లించండి

విశాలాంధ్ర-పలమనేరు: రాష్ట్రంలో ఉన్న 4 లక్షల మంది పెన్షనర్లకు పెండింగ్ లో ఉన్న 6 విడతల కరువు భృతి బకాయిలు వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వి. గురు రాజారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎన్జీవో భవనంలో ఏర్పాటు చేసిన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం పలమనేరు యూనిట్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... ప్రభుత్వం జూలై 2018 నుండి3.144 శాతం జనవరి2019 నుండి3.144 శాతం జూలై2019 నుండి5.24 శాతం ప్రకారం మొత్తం 90 నెలలు డి ఆర్ బకాయిలు, పిఆర్సి బకాయిలు చెల్లించవలసి ఉందని తెలిపారు.గత 4 సంవత్సరాలుగా వేలాది మంది పెన్షనర్లు డి ఆర్ బకాయిలు తీసుకోకుండానే మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకనూ ఆలస్యం చేసినట్లయితే మరింతమంది చనిపోయే ప్రమాదము ఉందని తెలిపారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రివర్యులు పెన్షనర్ల పట్ల మానవతా దృక్పథంతో ఆలోచించి పెన్షనర్లకు మరణించిన వారి వారసులకు డిఆర్ బకాయిలు వెంటనే విడుదల చేసి ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ హెచ్ ఎస్ పథకానికి రాష్ట్రంలో ఉన్న 10లక్షలు మంది ఉద్యోగులు పెన్షనర్లు ఉపాధ్యాయులు ఒక్కొక్కరూ 300 ప్రకారం 30 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు జమ చేస్తున్నారని ప్రభుత్వం అందించిన హెల్త్ కార్డులను కార్పొరేట్ వైద్యశాలు ఖాతరు చేయక పోగా వైద్యము సకాలంలోఅందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకొని లక్షలాది కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

బీసీల సత్తా చాటుదాం - జగన్ రెడ్డిని గద్దె దింపుదాం

జగన్ రెడ్డి బీసీ ద్రోహం పై పోరుబాట - రాష్ట్రంలో జగన్ రెడ్డి సైకో పాలన మితిమీరుతుంది
బీసీల దమ్మేంటో.. బీసీల దెబ్బ ఎలా ఉంటుందో వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డి చూపిస్తాం
చిత్తూర్ పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి

విశాలాంధ్ర పుత్తూరు టౌన్: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక విప్లవమైతే.. బీసీలకు రాజ్యాధికారం కల్పించడం, సామాజికంగా ఆర్థికంగా వృద్ధిలోకి తెచ్చేందుకు తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకం. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో బీసీల చరిత్ర రాయాలనుకుంటే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి ముందు ఆ తర్వాత అనేంతలా బీసీలను అక్కున చేర్చుకున్న పార్టీ తెలుగుదేశం అని తెలుగుదేశం పార్టీ చిత్తూర్ పార్లమెంట్బీసీసెల్అధ్యక్షులు,షణ్ముగరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు చిత్తూర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర,జిల్లా బీసీ నాయకులతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారుషణ్ముగ రెడ్డి మాట్లాడుతూ గతంలో రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన బీసీలకు ఎన్టీఆర్ చొరవ తీసుకుని రాజకీయ అవకాశాలు కల్పించారు.స్థానిక సంస్థల్లో 20శాతం రిజర్వేషన్లు కల్పించారు. అదే స్ఫూర్తితో చంద్రబాబు నాయుడు రిజర్వేషన్లను 34 శాతానికి పెంచి గ్రామస్థాయిలో రాజకీయ అవకాశాలు కల్పించారు. ఇప్పుడు కూడా తక్కువ జనాభా కలిగిన కులాలకు సైతం రాజకీయ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో సాధికార సమితులను ఏర్పాటు చేశారు. గ్రామస్థాయిలో బీసీలు రాజకీయాల్లోకి రావాలని, తాము అభివృద్ధి చెందడమే కాకుండా సమాజాభివృద్ధిలోనూ బీసీలు భాగస్వాములుగా ఉండాలని భావిస్తున్నారని తెలిపారు. ప్రతి సాధికార సభ్యుడూ గ్రామస్థాయిలో సమస్యల్ని గుర్తించాలి. జగన్ రెడ్డి చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించాలి. సాధికార సభ్యులు ఇచ్చే సమాచారంతోనే జిల్లా స్థాయిలో మేనిఫెస్టో రూపొందించి, సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధికి మార్గదర్శకాలు రూపొందించేలా చంద్రబాబు గారిని ఒప్పిస్తాను. పదవులు తీసుకున్న వారంతా ప్రజల్లోకి వెళ్లినపుడు ఎవరూ సిఫార్సు చేయాల్సిన అవసరం లేకుండానే భవిష్యత్తులో మెరుగైన అవకాశాలు వస్తాయని తెలిపారు.రాష్ట్రంలో సైకోని మించిన పాలన జగన్ రెడ్డి చేస్తున్నాడు. యుగానికో రాక్షసుడు వస్తాడంటే ఏమో అనుకున్నాం. జగన్ రెడ్డిని చూశాక నిజమే అనిపిస్తోంది. అధికారం కోసం సొంత బాబాయిని చంపేశారు. తొలుత చంద్రబాబు చేయించారన్నారు. తర్వాత అక్రమ సంబంధం అన్నారు. కూతురు చంపిందన్నారు. ఆస్తుల కారణంగానే అన్నారు. వివేకా హత్యపై జగన్ రెడ్డి చేసిన అరాచకాలతో సీరియల్ తీస్తే పదేళ్లైనా నడుస్తూనే ఉంటుందని చమత్కరించారు. ధర్మానికి విరుద్ధంగా నడిచేవారిని ప్రకృతి క్షమించదని వివేకా హత్య, కోడికత్తి లాంటి కేసుల్లో జగన్ రెడ్డి అవస్థలు చూస్తే ఎవరికైనా అర్థమవుతుంది. 43వేల కోట్ల కుంభకోణం కేసులో బెయిల్‌పై ఉన్న వ్యక్తికి రాష్ట్రాన్ని అప్పగించి దాని దుష్ఫలితాలు అనుభవిస్తున్నాం. అలాంటి వ్యక్తి ఇప్పుడు నాకు పేపర్లు లేవు, ఛానళ్లు లేవు, నేను బీదవాడిని అంటూ బీద అరుపులు అరుస్తున్నాడు. సాక్షి పేపర్, ఛానల్, సండూర్ పవర్, భారతి సిమెంట్స్ ఎవరివో జగన్ రెడ్డే సమాధానం చెప్పాలి. దేశంలోనే రిచ్చెస్ట్ సీఎం ఉన్న రాష్ట్రం.. ప్రతి రోజూ అప్పులు చేస్తేనే జీతాలివ్వలేని దుస్థితి హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్ రెడ్డి హెూల్ సేల్ గా దోచుకుంటుంటే.. వారి మంత్రులు ఆలీబాబా 40 దొంగల మాదిరిగా రాష్ట్రాన్ని పీక్కుతింటున్నారు. కేబినెట్లోని బీసీ మంత్రులు తమ పదవులు, తమ దోపిడీ కోసం జగన్ రెడ్డికి ఊడిగం చేస్తున్నారు.బీసీలు ఆత్మాభిమానం కలిగిన వారు. అవసరమైతే పస్తులుంటారే తప్ప.. తలవంచరు. బీసీలు ఆది నుండి తెలుగుదేశం పార్టీతోనే ఉంటున్నారు. ఆ విషయం తెలిసే.. బీసీలను అణగదొక్కేందుకు ప్రయత్నిస్తున్నాడు. చదువుకుంటే అభివృద్ధి చెందుతారనే భయంతో.. బీసీలకు చదువులు దూరం చేస్తున్నాడు. విదేశాల్లో చదువుకునే అవకాశాల్ని నాశనం చేశాడు. అసెంబ్లీలో ప్రశ్నిస్తున్నారన్న కక్షతో అచ్చెన్నాయుడిపై, మండలిలో ప్రశ్నిస్తున్నారనే కక్షతో యనమల రామకృష్ణుడిపై తప్పుడు కేసులు పెట్టారు. అలాగే రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర గారిపై సంబంధం లేని హత్య కేసు పెట్టి 53 రోజులు జైల్లో పెట్టారు. ప్రజాక్షేత్రంలో జగన్ రెడ్డిని చీల్చి చెండాడుతున్నాడన్న కక్షతో 68 సంవత్సరాలున్న అయ్యన్నపై రేప్ కేసు పెట్టారు. 26 మందిని హత్య చేశారు. 650 మందిపై తప్పుడు కేసులు పెట్టారు. 2500 మందిపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడ్డారన్నారు. బీసీల్లోని అన్ని కులాలను ఏకం చేసేందుకే సాధికార కమిటీలను ఏర్పాటు చేసుకున్నాం. అన్ని కులాల స్థితిగతుల్ని తెలుసుకుందాం. అధికారంలోకి వచ్చాక ఆయా కులాలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చే బాధ్యత తెలుగు దేశం తీసుకుంటుందన తెలియజేసారు. ప్రజాక్షేత్రంలో పని చేసి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేద్దాం. బీసీలకు అండగా నిలిచే తెలుగుదేశం పార్టీని గెలిపించుకుని, రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా పురోగతి సాధిద్దాం. బాబుని గెలిపించుకుందాం.. బంగారు భవిష్యత్తును సాధించుకుందాం. కష్టబడేవారికి న్యాయం చేసే బాధ్యత తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు చూసుకుంటారు అని అన్నారు. రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ.. బీసీలు ఎప్పుడూ తెలుగుదేశం పార్టీతోనే ఉన్నారు. బీసీలకు అండగా ఉండేది కూడా తెలుగుదేశం పార్టీ మాత్రమే. జగన్ రెడ్డి వచ్చాక బీసీలనుఅణగదొక్కడం తప్ప చేసిందేమీ లేదు. నిధుల్లేవు విధుల్లేవు. రాజకీయ అవకాశాలూ లేవు. అన్నింటినీ సొంత వారికి కట్టబెట్టి బీసీలను ఉద్ధరించాను అంటూ దగాతో కూడిన రాజకీయం చేస్తున్న జగన్ రెడ్డికి బీసీలంతా ఏకమై బుద్ధి చెప్పాలన్నారు. మొదలియార్ల సాధికార కమిటీ కన్వీనర్ వి.కే.ఎస్ వాసు మాట్లాడుతూ తెలుగు దేశం ప్రభుత్వంలో పవర్ లూమ్ కార్మికులకు సబ్సిడీ రూపంలో కరెంట్ చార్జ్ ఇచ్చే వాళ్ళని ఈ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంట్ ఛార్జ్ పై ఇచ్చిన సబ్సిడీ రద్దు చేసే విద్యుత్ స్లాబ్ రేట్లు పెంచి పవర్ లూమ్ కార్మికులను వీధిపాలు చేసిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని మా కార్మికులకు బతుకు లేక నేడు పొట్ట చేతిలో పెట్టుకొని కూలీ పనికి వెళ్తున్నారని దీని కారణం వైసిపి ప్రభుత్వమే కారణమని ఈ జగన్మోహన్ రెడ్డికి ఒక క్షణం కూడా పరిపాలించడానికి అర్హత లేదని ఈ సందర్భంగా తెలియజేశారు వడ్డెర సాధికార కమిటీ కన్వీనర్ వెంకటేష్ మాట్లాడుతూ మా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వడ్డెర కార్పొరేషన్ ద్వారా చాలామంది వడ్డెరలకుపనిముట్లతోపాటు కంకర క్వారీలను ఇచ్చేవారు అన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో మా జాతి మొత్తం నిర్వీర్యం అయిపోయిందని తెలియజేశారు చిత్తూర్ బీసీ సెల్ అధ్యక్షులు ఈశ్వర్ మాట్లాడుతూ.సోషల్ మీడియా వేధికగా ప్రస్తుతం రాజకీయ ప్రచారం మొత్తం నడుస్తోంది. ఈ సమావేశంలో పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి వినాయక్ గౌండర్, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, పార్లమెంట్ విశ్వబ్రాహ్మణ సాధికార కమిటీ అధ్యక్షులు బి.ఎస్.రామ్మూర్తి, పార్లమెంట్ వడ్డెర సాధికార కమిటీ అధ్యక్షులు సి.వెంకటేష్, పార్లమెంట్ కురబ సాధికార కమిటీ అధ్యక్షులు బతి గౌడ్, పార్లమెంట్ మొదలియార్ సాధికార కమిటీ అధ్యక్షులు వీకే వాసుదేవన్ పార్లమెంట్ దాసరి సాధికారికమిటి అధ్యక్షులు జయ చంద్ర బాబు, చిత్తూరు మాజీ డిప్యూటీ మేయర్ సుబ్రీ, పూతలపట్టు నియోజ కవర్గం బీసీ సెల్ అధ్యక్షులు ధరణి ప్రకాష్, చిత్తూర్ బీసీ సెల్ అధ్యక్షులు ఈశ్వర్ చిత్తూరు పార్లమెంటు బిసి సెల్ కార్యదర్శి కుమార్,చిత్తూరు పట్టణ బిసి సెల్ అధ్యక్షులు శంకర్, చిత్తూరు పట్టణ తెలుగు యువత అధ్యక్షులు యువరాజు రజక సాధికార కమిటీ మెంబర్ ప్రసాద్ జిల్లా టిఎన్ టిటియుసి సమన్వయ కార్యదర్శి పందారం మణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుష్పాల అలంకరణలో విరుపాక్షమ్మ అమ్మవారు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు గ్రామ దేవత విరుపాక్షమ్మ జాతర మహోత్సవాల్లో భాగంగా పెళ్లిరోజు ఆదివారం అమ్మవారు పుష్పాల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఉదయం కలశ స్థాపన, హెూమాలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు మంజునాథ స్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర- పలమనేరు: పలమనేరు నియోజకవర్గ పరిధిలో ఉన్న వాల్మీకి సంఘం నాయకులు ఆధ్వర్యంలో శ్రీ తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా వారు మొక్కుబడులు చెల్లించుకునేందుకు వాల్మీకి సంఘం నాయకులు బ్యాండ్ వాయిద్యాల నడుమ పురవీధుల గుండా ర్యాలీగా వచ్చి గంగమ్మ తల్లికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

పూర్వ శాసనసభ్యులు ఆంజనేయులకు సత్కారం

విశాలాంధ్ర -పలమనేరు: పలమనేరు నియోజకవర్గ పూర్వ శాసనసభ్యులు ఆంజనేయులను రసజ్ఞుల సమైక్య తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి సంయుక్తంగా వజ్ర చెన్నారెడ్డి స్మారక పురస్కారాన్ని కళామందిరంలో అందించారు. శాసనసభ్యునిగా తక్కువ కాలం పని చేసిన విలువలతో పని చేశారని కొనియాడారు. సంస్థల నిర్వాహకులు శ్రీపురం సీతారామయ్య, వై నరేంద్ర, పి తులసీనాదం నాయుడు,పుష్ప,చంద్రశేఖరయ్య,గిరిధర్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.అనంతరం పలమనేరు రిక్రియేషన్ క్లబ్ ప్రతినిధులు ఆంజనేయులను సత్కరించారు.

కనుల పండుగగా అమ్మవారి కళ్యాణం

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : మండలంలోని గరగలపల్లి వెంకటాపురంలో వెలసిన శ్రీ ధర్మరాజుల ద్రౌపతి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న మహాభారత యజ్ఞంలో భాగంగా ఆదివారం నాడు శ్రీ ద్రౌపతి అమ్మవారికి కళ్యాణోత్సవం ఘనంగా జరిపించారు ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో వివిధ రకాల పూలతో సుందరంగా అలంకరించారు తరువాత అమ్మవారి పుట్టినిల్లు అయిన పాత వెంకటాపురం గ్రామంలో నుండి అమ్మవారి మూర్తిని మెట్టినిల్లు అయిన కొత్త వెంకటాపురం గ్రామంలో నుండి పాండవుల మూర్తులను మంగళ వాయిద్యాలనడుమ వైభవంగా ఆలయంలోకి తీసుకుని వచ్చి అర్చకులు వేదమంత్రాలు నడుమ ఎంతో వైభవంగా అమ్మవారి కళ్యాణం జరిపించారు ఈ కళ్యాణోత్సవానికి ఆలయానికి సంబంధించిన 18 గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మహోత్సవాన్ని తిలకించారు తరువాత వచ్చిన భక్తులకు అన్నదానం తీర్థ ప్రసాదాలు అందించారు.

సత్య గంగమ్మ గుడి వద్ద అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర -పలమనేరు : పట్టణంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ సత్య గంగమ్మ గుడి వద్ద 15వ వార్డు కౌన్సిలర్ బి ఆర్ సి కుమార్ దంపతులు ఆధ్వర్యం లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని పేద ప్రజలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ ఆలయంలో పూజలు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల గంగమ్మ ఆలయంలో గంగ జాతర మహోత్సవాలలో భాగంగా ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా అమ్మ వారికి అభిషేకాలు నిర్వహించి హెూమాలు జరిపారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, పూజలు చేశారు . ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఘనంగా మాతృ దినోత్సవం

విశాలాంధ్ర - గంగవరం: మండలం లోని తెలుగు సాహిత్య సంస్కృతిక ఆదివారం వైభవంగా నిర్వహించారు. సంస్థ నిర్వాహకులు తులసీనాదం నాయుడు, పుష్ప గారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మాతృ మూర్తులను దుస్సులువాలతో సన్మానం చేసి, మాతృ మూర్తి గురించి వివరించారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-పలమనేరు: గంగవరం మండలంలో ఆదివారం మండల పరిధిలోని ఏదూరు గ్రామం నందు ఆర్ఎస్. హెల్త్ కేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవితేజ మాట్లాడుతూ...సుమారు వందమంది కి పైగా బిపి షుగర్ ఫైల్స్ కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామస్తులకు మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ పార్థసారథి, హేమావతి,ల్యాబ్ కళ్యాణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయము
కార్వేటి నగరం (గ్రామం. మరియు మం.)

e-Procurement Tender
NIT NO. COE/1295/2022-34 Dt. 12.12.2022.

దేవాలయ ప్రాంగణము నందు గ్రానైట్ ఫ్లోరింగ్ కొరకు e-Procurement ద్వారాటెండర్లు కోరడమైనది. వివరములకు http://tender.,apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.

ఇట్లు,
కార్యనిర్వహణాధికారి.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

జాతీయ స్థాయి సైనిక్,నవోదయ ప్రవేశ పరీక్షల శిక్షణకు అగ్రగామి సంస్థ విశ్వం

2023 సైనిక్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకుతో పాటు 10 లోపు 6 ర్యాంకులు సాధించిన విద్యార్థులు

సైనిక్ స్కూల్స్ లో 850 పై గా సీట్లు సాధించిన ఏకైక విద్యా సంస్థ విశ్వం

విశాలాంధ్ర- తిరుపతి: తిరుపతి లోని స్థానిక వరదరాజనగర్ లోని విశ్వం స్కూల్ నందు ఆదివారం నిర్వహించిన అవగాహన సదస్సుకు విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాఎయన్.విశ్వ నాథ రెడ్డి మాట్లాడుతూ సైనిక్,నవోదయ,మిలిటరీ స్కూల్స్ నాణ్యమైన విద్య, గుణనిర్మాణం మరియు వ్యక్తిత్వ నుసంపన్నతకు బెంచ్‌మార్క్ అని,సైనిక్ స్కూల్స్ మన దేశంలోని అత్యుత్తమ సైనిక అధికారిలను తయారు చేయడమే కాకుండా, సివిల్ సర్వీసెస్, మెడిసిన్, ఇంజినీరింగ్, మర్చంట్ నేవీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మరియు ఇతర రంగాలలో గణనీయమైన విజయాన్ని సాధించదానికి ఉపయోగపడుతయని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా తిరుపతి విశ్వం విద్యా సంస్థల నందు విద్యార్థులకు సైనిక్,నవోదయ,మిలిటరీ స్కూల్స్ ఎంట్రన్స్ టెస్ట్ లకు ప్రత్యేక శిక్షణ ఇస్తూ జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకులను సాదిస్తు విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేస్తూ విద్యే ప్రథమ ధ్యేయంగా బోధిస్తునట్లు తెలిపారు.2023-2024 విద్యా సంవత్సరానికి జాతీయ స్థాయిలో 6 మరియు 9వ తరగతిలో ప్రవేశము కొరకు జరిగిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ టెస్ట్ ప్రవేశ పరీక్ష ఫలితాలోను తిరుపతి విశ్వం విద్యార్థులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు, ఆల్ ఇండియా 10వ ర్యాంకుతో పాటు 10 లోపు 6 ర్యాంకులు సాధించి సంచలన ఫలితాలు నమోదు చేశారు అని తెలిపారు.జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడంతో పాటు అత్యుత్తమ మార్కులను విశ్వం విద్యార్థులు సాధించారు.6వ తరగతి గణితంలో 150/150 మార్కులు మరియు ఇంటెలిజెన్స్ టెస్ట్ లో 50/50 మార్కులు,9వ తరగతి గణితంలో 200/200 మార్కులను విశ్వం విద్యా సంస్థల విద్యార్థులు సాధించడం మన రాష్ట్ర విద్యాశాఖకే గర్వకారణమని తెలియజేశారు.పోటీ పరీక్ష ఏదైనా విశ్వం విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం ఆనవాయితీగా మారింది అని తెలియజేశారు,గత 33 సంవత్సరాలుగా సంచలన ఫలితాలు సాధించి రికార్డులు తిరిగరాయడం తమ విద్యార్థుల ఫలితాలతో సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ యన్.విశ్వచందన్ రెడ్డి,కరస్పాండెంట్ తులసి విశ్వనాథరెడ్డి,ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థుల తలిదండ్రులు పాల్గొన్నారు.పోటీ పరీక్షలకు సంబంధించి మరిన్ని వివరాల కొరకు 93999 76999 / 86888 88802 ఫోన్ నంబర్లను సంప్రదించగలరు అని తెలిపారు.

ఆటో కార్మికులకు యూనిఫాం పంపిణీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు గ్రామపంచాయతీ పరిధిలో గల దామినేడు ఇందిరమ్మ హౌసింగ్ కాలనీలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గల ఆటో స్టాండ్ వద్ద తిరుపతి గంగ జాతర సందర్భంగా కాలనీ ప్రజలకు అంబలి పంపిణీ కార్యక్రమాన్ని తిరుచానూరు గ్రామపంచాయతీ సర్పంచ్ రామచంద్ర రెడ్డి,ఏఐటియుసి చంద్రగిరి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, బ్రాహ్మణపట్టు ఎంపీటీసీ సభ్యులు యోగానంద రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఆటో స్టాండ్ లో ఉన్న కార్మికులందరికీ బట్టల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుచానూరు పంచాయతీలు సుమారు 500 మందికి పైగా ఆటో కార్మికులు జీవనం కొనసాగిస్తున్నారని వారికి ఎలాంటి కష్టం కలిగిన వారికి అండగా పంచాయతీ అలాగే ఏఐటియుసి యూనియన్ సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని అన్నారు.ఆటో కార్మికులు కూడా ఆటో తోలే సందర్భంలో అనేక జాగ్రత్తలు పాటించాలని ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని,తాగి ఆటోను నడపరాదని క్రమశిక్షణతో మెలగాలని ప్రయాణికుల పట్ల, స్థానికుల పట్ల గౌరవ మర్యాదలు చూపాలని అలాంటివారికి అన్ని రకాల సహకారాలు అందిస్తామని అండగా ఉంటామని వారు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులందరూ నాయకులకు శాలువలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు వెంకటేష్ రెడ్డి,దయానంద్, సుబ్రహ్మణ్యం పిళ్లే వాసు,వెంకీ దాము,సురేష్ ,శ్రీనివాసులు,లక్ష్మీ, ఆటో కార్మికులు ఇందిరమ్మ హౌసింగ్ కాలనీ ప్రజలు,స్థానికులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సహాయం చేసిన మస్తాన్ యాదవ్

విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరి మండలం,జంగాలపల్లి గ్రామం హరిజనవాడకు చెందిన పెనుబాకు ఈశ్వరయ్య ఇల్లు ఇటీవల ప్రమాదవ శాత్తు కాలిపోయిన విషయంతెలుసుకున్న వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ జంగాలపల్లి హరిజనవాడ లో వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

తిరుమల ఆకాశగంగ వద్ద ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు

విశాలాంధ్ర - తిరుమల: క్షేత్రంలోని అంజనాద్రి కొండపై ఆంజనేయస్వామివారు జన్మించిన ఆకాశ గంగ తీర్థం వద్ద హనుమజ్జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమ య్యాయి.ఇందులో భాగంగా ఆకాశగంగ వద్ద అంజనాదేవి, బాల ఆంజనేయస్వామివారికి అభిషేకం, తమలపాకులతో పూజ, మల్లె పూలతో అర్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఈఓ వీరబ్రహ్మం పాల్గొన్నారు.జపాలి ఆంజనేయ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పణ :జపాలి శ్రీ అంజనేయ స్వామివారికి జెఈఓ వీరబ్రహ్మం పట్టు వస్త్రాలు సమర్పించారు. అంతకుముందు ఆలయం వద్దకు చేరుకున్న జెఈఓకు హథీరాంజీ మఠం మహంతు అర్జున్ దాస్‌జి మహంతు స్వాగతం పలికారు. జాపాలి తీర్థంలో

గల శ్రీఆంజనేయస్వామి వారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.ఈ పూజ కార్యక్రమంలో సివిఎస్వో నరసింహ కిషోర్, ఎస్వీబిసి సిఇవో శ్రీ షణ్ముఖ కుమార్, డిప్యూటీ ఈవోలు లోకనాథం, సెల్వం, విజివో బాలిరెడ్డి, హథీరాంజీ మఠం ప్రతినిధులు, వైఖానస ఆగమసలహాదారు మోహనరంగా చార్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. శ్రీ బేడి ఆంజనేయస్వామివారికి శ్రీవారి ఆలయానికి ఎదురుగానున్న శ్రీ బేడి ఆంజనేయస్వామివారి ఆలయంలో ఉదయం 8 గంటలకు ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు.మొదటి ఘాట్‌రోడ్డు ఏడవమైలు వద్ద ఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి :మొదటి ఘాట్‌రోడ్డులోని ఏడవమైలు వద్ద ఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి నిలువెత్తు విగ్రహానికి మధ్యాహ్నం 3 గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

యువగళం పాదయాత్ర సంఘీబావానికి తరలి రండి:పులివర్తినాని

విశాలాంధ్ర - చంద్రగిరి: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేస్తున్న "యువగళం పాదయాత్ర" సోమవారం నాటికి 100వ రోజుకి చేరుతున్న సందర్భంగా నారా లోకేష్ బాబుకు సంఘీభావం తెలుపుతూ సోమవారం ఉదయం 9:00 గంటలకు చెర్లోపల్లి సర్కిల్ హనుమాన్ గుడి నుండి చంద్రగిరి టవర్ క్లాక్ సెంటర్ వరకు పాదయాత్ర జరుగుతుందని, చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసిలు, ఎంపిటిసి లు,సర్పంచ్ లు,మాజీ సర్పంచ్ లు, రాష్ట్ర, పార్లమెంటరీ, నియోజకవర్గ, మండల, గ్రామ,స్థాయి నాయకులు మరియు అనుబంధ కమిటీల నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ మరియు సెక్షన్ ఇంచార్జ్ లు, మహిళా నాయకురాళ్ళు, యువత, కార్యకర్తలు మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ తప్పనిసరిగా హాజరై ఈ కార్యక్రమాన్ని దిగ్విజయవంతం చేయాలని తెదేపా చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు, చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి పులివర్తి నాని కోరారు.

గంగమ్మ తల్లికి సారె ఇచ్చే అదృష్టం కలగడం చాలా సంతోషంగా ఉంది.

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్ కె రోజా

విశాలాంధ్ర - తిరుపతి : గంగమ్మ తల్లికి సారె ఇచ్చే అదృష్టం కలగడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్. కె. రోజా పేర్కొన్నారు.తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లి జాతర సందర్భంగా ఆదివారం ఉదయం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కుటుంబ సభ్యుల తో కలసి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లికి సారె సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయం నందు మంత్రి మీడియాతో మాట్లాడుతూ బిడ్డలందరినీ చల్లగా చూసుకుంటు అందరిని కాపాడుకుంటూ పిల్లల భవిష్యత్తుకు తల్లులు కోరుకునే విధంగా ఇవ్వడమే గంగమ్మ తల్లి కే చెల్లునని, గంగమ్మ తల్లి మన తిరుపతి ఆడబిడ్డని నేను చదువుకునే రోజుల్లో చూసిన గంగజాతరకు ఇప్పుడు జరుగుతున్న గంగ జాతర కు చాలా అభివృద్ధి చెందిందన్నారు. ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఈ గంగమ్మ ఆలయానికి తీసుకువచ్చి ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న శాసన సభ్యులు మా గురువుగారు అయినటువంటి భూమన కరుణాకర్ రెడ్డి గారికి నా ప్రత్యేక అభినందనలు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగ గా ప్రకటించిన ముఖ్యమంత్రి కి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. తిరుపతి చిత్తూరు జిల్లాల ప్రజలకే కాకుండా భారత దేశ ప్రజలందరికీ తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ మహిమ,గొప్పదనం, చరిత్రను, విశిష్టతను తెలియజేసే విధంగా గంగ జాతర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈరోజు వేలాది మంది భక్తులు అమ్మను దర్శించుకోవడం, పొంగ లుపెట్టడం,మహా కుంబాభిషేకం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత సంవత్సరంలో మంత్రిగా గంగమ్మ ఆలయానికి రావడంజరిగిందని, ఈ సంవత్సరం గంగమ్మ జాతర రాష్ట్ర పండుగ గా నిర్వహిస్తున్న సందర్భంగా రావడం గంగమ్మ తల్లి ఆశీర్వాదమేనని తెలిపారు. గంగమ్మ తల్లి అందరినీ చల్లగా చూడాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఆయు ఆరోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు అందజేయాలని, రాష్ట్ర పరిపాలనకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా పరిపాలించే విధంగా ముఖ్యమంత్రి కి అమ్మవారు దీవెనలు నిండుగా ఉండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగిందని తెలిపారు. అమ్మవారికి తన కుటుంబ సభ్యులతో కలిసి సారె అందజేసే భాగ్యం కలిగినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు.అంతకు ముందు పట్టణంలోని గాంధీ విగ్రహం నుండి రాష్ట్రంలోనే వివిధ జిల్లాల కు చెందిన వివిధ రకాల కళాకారులు దారి పొడవునా జానపద శైలిలో సాగే అమ్మ వారి భక్తి కీర్తనలతో, డప్పు వాయిద్యాల నడుమ భక్తులు లయబద్ధంగా చిందేస్తూ పులకించి పోయారు. గంగమ్మ నామ స్మరణతో, నవదుర్గలు, కాంతారా, తప్పెటగుళ్ళు, డప్పులు,తీన్ మార్, కీలు గుర్రాలు, కొమ్ము కొయ్య, దింసా, పగటి వేషగాళ్ళు, పులివేషాలు, గరగల్లు, బోనాల కళాప్రదర్శలు నడుమ మంత్రి కుటుంబ సభ్యులతో ఊరేగింపుగా సారె తీసుకొని ఆలయం చేరుకోగా ఆలయం వద్ద ఎమ్మెల్యే, ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణ కుంభ స్వాగతం పలికారు.అనంతరం మంత్రి అమ్మవారికి సారె సమర్పించి ప్రత్యక పూజనిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ కట్టా గోపి యాదవ్, ఈవో ముని కృష్ణయ్య,డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి,ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు, భక్తులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

నేషనూరు గ్రామంలో పడకేసిన పారిశుద్ధ్యం

మండల అభివృద్ధి అధికారి నిర్లక్ష్యం కారణమే అంటున్న స్థానికులు -రోగానికి గురవుతున్న గ్రామస్తులు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు మండల పరిధిలోని నేషనూరు గ్రామపంచాయతీలో పడకేసిన పరిశుభ్రత లోపం నేషనూరు అని గ్రామస్తులు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు గత సంవత్సరం కాలంగా డ్రైనేజీ మురికి నీళ్లు రోడ్డుపైకే పారుతున్న ఇళ్ల మధ్యలోనే నిల్వ ఉండడం వల్ల ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాత్రి పూట కునుకు లేక దోమల బెడద ఎక్కువగా తీవ్రంగా ఉండటం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా చిన్న బిడ్డల నుంచి వృద్ధుల వరకు అనారోగ్యానికి గురి అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నాయి కొంతమంది అనారోగ్యానికి జ్వరం బాధపడి కొంత వరకు కోల్పోవడం ఇప్పుడు ఇలాంటివి అక్కడున్న ప్రజలని మరి కొందరు అనారోగ్యం గురయ్యే విధంగా మురికి నీరు దోమలు వలన రోగాలబారిన పడె అవకాశం ఉంది. గ్రామస్తులు మాట్లాడుతూ పుత్తూరు మండల అభివృద్ధి శాఖ అధికారులకు పలుమార్లు వినిపించుకున్న ఏమాత్రం పరిష్కరించ లేకపోతున్నారు. గ్రామ సర్పంచ్ కూడా పట్టించుకోలేదు. ఆదివారం ఉదయం స్థానికంగా ఉన్న గ్రామస్తులు స్వయంగా తమ ఇంటి ముందు కాలువను శుభ్రపరచుకున్నారు. కాలువ పూడికతను పనులు చాలాకాలంగా చేయలేక పోవడం వల్ల మరమ్మత్తులు పనులు అలాగే చెత్తాచెదరం పేరుకుపోయింది.

గ్రామంలో పంచాయతీ కార్యదర్శి అధికారులు నేషనూరు గ్రామ ప్రజలు సమస్యలపై మండల శాఖ అధికారులు అడిగితే మొహం చాటేసుకుం టున్నారు. ఇప్పటికైనా సంబంధించిన జిల్లా శాఖ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, శివ, సతీష్ కుమార్ మునికృష్ణయ్య, ఆదెమ్మ, పద్మ, మునియమ్మ, కుమారి, జయశ్రీ, మాధవి అంజలి, మునిరాజు, లతా తదితరులు విశాలాంధ్ర విలేకరికి తమ ఆవేదనను తెలిపారు.

ఉషోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

ఘనంగా మాతృదినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఉషోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మాతృదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మొదట ఉషోదయ ఫౌండేషన్ అధ్యక్షురాలు చక్రాల ఉష ఆధ్వర్యంలో ఊరందూరులో దివంగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మను ఘనంగా సత్కరించి ఆమె ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం శ్రీకాళహస్తి పట్టణ శివారులోని భరద్వాజ తీర్థంలో గల వృద్ధుల ఆశ్రమంలో ఉన్న వారికి చీరలు, పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు అందించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అక్కడ నుంచి తొట్టంబేడు మండలం శివనాథపురంలో ఉన్న అమ్మ ఆశ్రమంలో ఆశ్రమం నిర్వాహకులు భూలక్ష్మి, సరస్వతమ్మ, సరోజమ్మను ఘనంగా సత్కరించారు. అమ్మ ఆశ్రమంలో ఉంటున్న అమ్మలకు చీరలు, పండ్లు, బిస్కెట్లు అందజేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా చక్రాల ఉష మాట్లాడుతూ... అమృతం ఆయుష్షు పోస్తుందో లేదో తెలియదు కానీ... అమ్మమాత్రం, తన ఆయుష్షును సైతం బిడ్డకే అందిస్తుందన్నారు. నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలని కోరుకుంటుందన్నారు. నవ మాసాలు కడుపులో కదలాడే తన బిడ్డను కంటిపాపలా చూసుకుంటుందన్నారు. ప్రసవ సమయంలో నరకాన్ని అనుభవిస్తూనే తన బిడ్డ క్షేమం కోసం పరితపిస్తుందన్నారు. జీవితాంతం తమ పిల్లలే లోకంగా జీవించే తల్లి రుణం తీర్చుకోవడం కష్టమే అన్నారు. మాతృదినోత్సవం రోజున ఆ త్యాగమూర్తిని సంతోషపెట్టే బాధ్యత మన చేతుల్లోనే ఉందన్నారు. అమ్మ ప్రేమ గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం విజయ, శ్రీలక్ష్మి, ఊహ, జయశ్రీ, సుభాషిణి, మహేష్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా హనుమాన్ జయంతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ప్రాంగణంలోని 16కాళ్ల మండపంలో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. 16 కాళ్ళ మండపంలో వెలిసి ఉన్న మారుతీ విగ్రహానికి ఆలయ అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ విశేష అభిషేక సేవకు ముఖ్య అతిథిగా ఆలయ ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. తొలుత కలశ స్థాపన పూజలు జరిపారు. అనంతరం హనుమాన్ విగ్రహానికి వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారికి చందనంతో విశేష అలంకారం చేసి ధూప దీప నైవేద్యాలు నివేదించి, పూర్ణ హారతులు సమర్పించారు. భక్తులు అభిషేక సేవను తిలకించి జై హనుమాన్ అంటూ స్వామి నామస్మరణలు చేస్తూ పరవశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ తనిఖీదారు హరిబాబు యాదవ్, వేద పండితులు మారుతీ శర్మ, అర్చకులు తులసి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి జగనన్న కే సాధ్యం

విశాలాంధ్ర పెళ్లకూరు: మండలంలోని పెన్నేపల్లి గ్రామం నందు ఆదివారం సూళ్లూరుపేట శాసనసభ్యులు మరియు టీటీడీ బోర్డు మెంబర్ కిలివేటి .సంజీవయ్య ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగినది. గ్రామ సర్పంచ్,కే .లక్ష్మి ఆమె భర్త చక్రపాణి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వము ద్వారా వారు పొందిన లబ్దిని తెలియజేసి, సుమారు రెండున్నర లక్షల నుండి 5 లక్షల వరకు లబ్ధి తెలియజేస్తూ,కరపత్రాలు పంచడం జరిగినది. ఇదే అభివృద్ధిని మీరు మళ్లీ పొందాలంటే 2024 లో వచ్చేటటువంటి ఎన్నికల్లో తిరిగి జగనన్నకు ఓటు వేసి, మరల జగన్మోహన్ రెడ్డిని సీఎంగా చేయవలసిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ పోలంరెడ్డి. శేఖర్ రెడ్డి, జడ్పిటిసి ఎన్. ప్రిస్కిల్లా, వైఎస్సార్సీపీ మండల ప్రెసిడెంట్ సుధాకర్, చైతన్య కృష్ణారెడ్డి, మద్దాలి సోమశేఖర్ రెడ్డి, సురేష్ రెడ్డి, అన్ని శాఖల అధికారులు, వైయస్సార్సీపి ఎంపీటీసీలు ,సర్పంచులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కోదండరామస్వామి ఆలయంలో లక్ష తులసి పూజ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని కోనేటిమీట్టలో ఉన్న శ్రీ కోదండ రామాంజనేయ స్వామి వారి దేవస్థానంలో రెండు రోజుల నుండి హనుమ జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు సంప్రదాయపద్ధంగా నిర్వహిస్తున్నారు. హనుమ జయంతి పర్వదినం సందర్భంగా స్వామివారికి విశేషాలంకరణ, అభిషేకం, లక్ష తమలపాకులతో భక్తులచే సామూహిక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పూజా కార్యక్రమాలలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

తూర్పువీధిలో :

తూర్పు వీధి ఆంజనేయస్వామి విగ్రహం వద్ద తమలపాకుల పూజ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గూడూరు రూరల్ సీఐ దశరథ రామారావు, పట్టణ సీఐ హజరత్ బాబులు తూర్పు వీధిలోని ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేశారు.

చెన్నకేశవ స్వామి ఆలయంలో :

కరణాల వీధిలోని శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆదివారం సామూహిక తమలపాకు సేవ కార్యక్రమం నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో సామూహిక తమలపాకు సేవా కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

శ్రీరామ రక్ష కుటీరంలో :

గూడూరు రెండో పట్టణ పరిధిలోని శ్రీరామరక్ష కుటీరంలో హనుమ జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఆంజనేయ స్వామి వారికి విశేషాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అష్టోత్తర శత సహస్ర నాగవల్లి దళ తమలపాకుల సామూహిక అర్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

యువగళం పాదయాత్రకు సంఘీభావంగా

వెంకటగిరిలో పాదయాత్ర

విశాలాంధ్ర -వెంకటగిరి : తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర100 రోజులు పూర్తి చేసుకుని 1250 కి.మీ. లకు పైగా పూర్తి చేసుకున్న శుభసందర్భంగా సోమవారం ఉదయం వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ ,మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో పోలేరమ్మ గుడి వద్ద నుండి క్రాస్ రోడ్డు ఎన్టీఆర్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్యులు కురుగొండ్ల రామకృష్ణ పాల్గొంటున్నారు. మండలంలోని రూరల్ పరిధిలోని ప్రతి పంచాయతీ నుండి క్లస్టర్, యూనిట్ ఇంఛార్జీలు, బూత్ కన్వీనర్లు, ఐ టీడీపీ కోఆర్డినేటర్స్, అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం పెద్ద ఎత్తున జయప్రదం చేయవలసిందిగా వెంకటగిరి టిడిపి రూరల్ అధ్యక్షులు పప్పు చంద్రమౌళి రెడ్డి కోరారు.

క్రికెట్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-తొట్టంబేడు: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం తొట్టంబేడు మండలం శేషమనాయుడుకండ్రిగ గిరిజనకాలనీకి చెందిన యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలవగుంట భరత్ రెడ్డి మాట్లాడుతూ యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో తాను ఈ క్రికెట్ కిట్లు అందజేస్తున్నట్లు చెప్పారు. యువత వేసవి విరామ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రీడల్లో ప్రావీణ్యం పొందాలనే ఉద్దేశంతో తొట్టంబేడు మండలంలోని ప్రతి గ్రామంలో యువ తకు క్రీడా సామాగ్రి పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భరత్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన మస్తాన్ యాదవ్

విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరి టౌన్,కుమ్మరి వీధి 23వ వార్డ్ చెందిన గొర్ల మనోహర్ యాదవ్ అత్తమ్మ బొలిగార్ల సిద్దేశ్వరమ్మ అనారోగ్య కారణంగా తుదిశ్వాస విడిచారుఆ విషయం తెలుసుకున్న వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ బొలిగల మస్తాన్ యాదవ్ కుమ్మరి వీధి 23వ వార్డ్ లో వారి స్వగృహానికి వెళ్లి వారి బౌతికాయానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.సిద్దేశ్వరమ్మకు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారువారితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,డాక్టర్ మస్తాన్ యాదవ్ స్నేహితులు పాల్గొని నివాళులర్పించారు.

అలిమేలు మంగాపురంలో ముగిసిన మాతమ్మ వేడుకలు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం అలిమేలు మంగాపురం గ్రామంలో గత ఐదు రోజులుగా కొనసాగిన మాతమ్మ ఉత్సవాలు ఆదివారంతో ముగిసింది.ఉత్సవాలు భాగంగా చివరి రోజు మాతమ్మ దేవాలయం ఆవరణలో ఉదయం 11 గంటలకు వందలాది మంది భక్తులు పొంగళ్ళు వండి అమ్మవారికి చీర పసుపు కుంకుమ,గాజులు తదితర సారెను సమర్పించి పూజలు నిర్వహించారు.మధ్యాహ్నం 12 గంటలకు అమ్మవారికి ముగ్గు వేసి దీపాలతో అలంకరించారు.సాయంత్రం నాలుగు గంటలకు పందారం బండ్లు,సాయంత్రం 7 గంటల సమయంలో కాపు కొట్టుకున్న మాతమ్మ భక్తులు అగ్నిగుండ ప్రవేశం,రాత్రి 8 గంటలకు మాతమ్మ అమ్మవారిని వివిధ పుష్పాలతో అలంకరించి, ఆభరణాలను తొడిగి భక్తులు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.గ్రామ సర్పంచ్ శిరీష శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవ కార్య నిర్వాహక కమిటీ సభ్యులు పెద్ద గొల్ల ఢిల్లీ బాబుయాదవ్,గ్రామ పెద్ద పురుషోత్తం రెడ్డి, మందనాగయ్య, రాధాకృష్ణ,నాగభూషణం తదితర సమక్షంలో అమ్మవారు ఊరేగింపు ప్రారంభమయ్యాయి.రాత్రి 8 గంటల ప్రారంభమైన అమ్మవారి ఊరేగింపు తెల్లవారుజామున నాలుగు గంటల వరకు కొనసాగింది.మాతమ్మ అమ్మవారు దర్శనభాగం కలగడంతో ప్రతి ఇంట కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. కాగా గ్రామంలో బుధవారం ప్రారంభమైన మాత మహోత్సవాలు చిన్న చిన్న సంఘటన మినహా ఆదివారంతో ముగిసింది.

17న గూడూరులో జాబ్ మేళా

విశాలాంధ్ర - గూడూరు : గూడూరులోని ఐటిఐ ప్రభుత్వ కళాశాలలో ఈ నెల 17న మినీ జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ శ్రీరాములు, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి ఎస్. శ్యామ్ మోహన్ ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి,10వ తరగతి, ఇంటర్, డిప్లమా, ఐటిఐ, డిగ్రీ, ఇంజనీరింగ్ పాసైన యువతీ, యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.